





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 01ఫిబ్రవరి 2026


## డిజిటల్ సర్వేలు ఆదాయ పెంపా?

# రాజకీయ కక్షలా?

### అనుమతులకు మించి నిర్మాణాలపై నోటీసుల పర్వం

### మేజర్ గ్రామపంచాయతీల్లో వివాదాస్పద సర్వేలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఆదాయం పెంపు లక్ష్యంగా అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామంటూ కొండాపూర్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీల్లో పాలకవర్గాలు నోటీసులు జారీ చేస్తూ డిజిటల్ సర్వేలు చేపడుతున్నాయి. నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగాయా? లేక నిబంధనలు అతిక్రమించారా? అన్నది పూర్తిగా తెలుసుకునేందుకు ఈ సర్వేలు చేస్తున్నామని పాలకవర్గాలు చెబుతున్నాయి.

***గత నిర్మాణాలపై ఇప్పుడు నోటీసులెందుకు?***

ఇప్పటికే పూర్తయి వ్యాపారాలు కొనసాగుతున్న భవనాలపై కూడా నోటీసులు జారీ చేసి డిజిటల్ సర్వేలు చేయడంపై వ్యాపారస్తులు, నిర్మాణ దారులు అభ్యంతరం వ్యక్తం చేస్తు న్నారు. "గ్రామ పంచాయతీ ఆదాయం పెంచేందుకే సర్వేలు చేస్తున్నాం. సర్వే ఆధారంగా పన్నులు నిర్ణయిస్తాం" అని పాలకవర్గాలు సమాధానం ఇస్తున్నాయని నిర్మాణ దారులు అంటున్నారు.

మిగతా 2 లో..

### నేటి నుండి బెక్కల్ రామలింగేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాలు...



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేడు ఆదివారం ఫిబ్రవరి 1 తేదీ నుండి 15వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. బ్రహ్మాచాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. కాకతీయ చక్రవర్తులు తమ పరిపాలన కాలంలో శైవ మతాన్ని పెంపొందించడంలో భాగంగా శైవ క్షేత్రాలను నిర్మించారు. శైవ క్షేత్రాలలో ప్రసిద్ధికెక్కిన పుణ్యక్షేత్రమే బెక్కంటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం. బెక్కల్ లో రామాచల క్షేత్రంపై 1117 స్వస్తి శ్రీ రాక్షస నామ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున రుద్రమదేవి రామలింగేశ్వర ఆలయాన్ని ప్రతిష్టించి చిన్న ఆలయంను నిర్మింపజేసింది. ఈ ఆలయ పూజారిగా శ్రీ విశ్వేశ్వరజి అను పూజారిని నియమించి అతని జీవనోపాధికై కొంత భూదానం చేయడం జరిగింది. భద్రంగాపురంగా వాసికెక్కిన ఈ ప్రాంతానికి సామంత రాజుగా మళ్లీ

మిగతా 2 లో..

### భూ నిర్వాసితుల గుండె గోడు కాంగ్రెస్‌తోనే పరిష్కారం

8 లో..

### విధి నిర్వహణలో మెరుగైన సేవలతోనే గుర్తింపు....

### ప్రజా ఉద్యమాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి గద్దర్

5 లో..

# ఇష్టానుసారం వండితే సహించేది లేదు

### -నీళ్ల లాంటి కూరలా?...పప్పు చారులో పప్పేది..

### -బెజ్జంకి కస్తూరిబా గాంధీ విద్యాలయ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ హైమావతి ఆగ్రహం...-



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

పప్పుచారులో నీటి శాతం ఎక్కువ ఉండడంతో కలెక్టర్ హైమావతి వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ ఇష్టానుసారం వంటలు వండితే సహించేది లేదని హెచ్చరించారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి భోజన వసతిని,వంటల తీరును పరిశీలించి స్టాక్ రికార్డులను పరిశీలించి కామన్ డైట్ ని ఎందుకు పాటించడం లేదని స్టాక్ రిజిస్టర్ లో రాసిన పరిమాణానికి వండిన కూరలకు పొంతనలేదని ఎస్ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యానికి కారకులైన ఎస్ఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారి డీఈవో కు అక్కడి నుంచే

### ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు

4 లో..

### విద్యార్థుల్లో దాగి ఉన్ననైపుణ్యాన్ని బయటకు తీసేందుకే క్రీడా పోటీలు

6 లో..

సూర్య
ఆదివారం 01ఫిబ్రవరి 2026

# ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం





**కొల్హారం సూర్య మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం రాంపూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు శనివారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న నాలుగో వార్డ్ లో నూతనంగా బోరు వేశారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల ఇరువైపులా మొరం వేయడం జరిగిందని పేర్కొన్నారు పారిశు ధ్యం కార్మికులతో గ్రామంలో మురికి కాలువలను తీయడం జరిగిందని తెలిపారు అలాగే ప్రజల దాహార్తి సమస్యను పరిష్కరించడం కోసం ప్రత్యేక దృష్టి పెడదామని తెలిపారు గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ తీర్చిదిద్దడమే నా లక్ష్యమని పేర్కొన్నారు పేద ప్రజల కోసం గ్రామంలో ఏ సమస్య ఉన్నా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించే అంతవరకు కృషి చేస్తానన్నారు విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో తిరిగి ఎక్కడ ఎక్కడ కరెంటు స్తంభాలు వైర్ల సమస్యలు ఉన్నాయని పరిశీలించిరూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రాంపూర్ ఇంద్రనగర్ కాలనీలో మెయిన్ వేరు ఇండ్లపై నుంచి వెళ్లడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఏ ఈ. మహమూద్ లైన్మెన్ అప్సర్ ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు రాందాస్ స్వరూప బాలమని మంగమ్మ సాయిలు సునీత గ్రామస్తులు గోవర్ధన్ రెడ్డి పోచయ్య మోహన్ ప్రశాంత్ గురు ప్రసాద్ అనిల్ రవి గణేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# డిజిటల్ సర్వేలు ఆదాయ పెంపా? రాజకీయ కక్షలా?

(మొదటి పేజీ తరువాయి..)

మరోవైపు ఈ నోటీసుల వెనుక రాజకీయ కక్షే కారణమని ప్రైవేటు స్కూళ్ల యాజమానులు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు.

తాము అన్ని అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి, పంచాయతీ నిబంధనల మేరకు పన్నులు కూడా కడుతున్నామని వారు స్పష్టం చేస్తున్నారు.

ఎంపిక చేసి నోటీసులా? అనుకూలులపై మౌనమా? ఒకే గ్రామపంచాయతీ పరిధిలో వందల సంఖ్యలో జి+2 పై అంతస్తుల ఇళ్లు, వ్యాపార సముదా యాలు నిర్మాణమై వ్యాపారాలు కొనసాగుతున్నా, కొందరికి మాత్రమే నోటీసులు ఇవ్వడం వివాదా స్పదంగా మారింది.పాలకవర్గాలకు అనుకూలంగా ఉన్న వారిపై ఎలాంటి చర్యలు లేకుండా, తమకు నచ్చని వారినే టార్గెట్ చేసి నోటీసులు, డిజిటల్ సర్వేలు, రికార్డుల తనిఖీలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వీధిలైట్ల తొలగింపుపైనా ఆరోపణలు**

కొన్ని మేజర్ గ్రామపంచాయతీల్లో పాలకవర్గాలకు అనుకూలంగా లేని వారి కార్యాలయాల ముందు వీధిలైట్లను కూడా తొలగిస్తున్నారన్న ఆరోపణలు మరోవైపు కలకలం రేపుతున్నాయి.నిబంధనలు అందరికీ సమానంగా అమలవ్వాలన్న డిమాండ్ ఇళ్ల నిర్మాణం పేరుతో అనుమతులు తీసుకొని వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్ని నిర్మాణాలకు సమానంగా నోటీసులు ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పన్నుల పెంపుకు జిల్లా అనుమతులు అవసరం**

గ్రామపంచాయతీ పన్నులు పెంచేందుకు జిల్లా పంచాయతీ అధికారుల అనుమతులు తప్ప నిసరిగా కావాలని గ్రామపంచాయతీ అధికారులు చెబుతున్నారు.

***పారదర్శకతకు సమగ్ర విచారణే మార్గం***

ఈ నోటీసుల పర్వం, డిజిటల్ సర్వేల విధానం నిజంగా గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన కోసమా? లేక రాజకీయ కక్షల ఫలితమా? అన్నది అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపినప్పుడే నిజం బయటపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# నేటి నుండి బెక్కల్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.....



(మొదటి పేజీ తరువాయి..)

చెదరకుండా గర్భాలయంలో ఉండునట్లుగా ప్రముఖ ఆలయాన్ని అతని పేరు మీద మల్లికార్జున స్వామి ఆలయంను నిర్మించాడు. మల్లీ రెడ్డి తన వంశంలోని 21 మంది పేరుమీద గుట్టపై 21 శివాలయాలను నిర్మించి శివలింగాలను ప్రతిష్టించినట్లు ఆలయంలోని శిలా శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ రామాచల క్షేత్రంపై ఎంతోమంది అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ నివసిస్తూ ఉంటారు. ఈ రామాచల క్షేత్రంపై నివసిస్తే తమకున్న ఆరోగ్య సమస్యలు నయమవుతాయ ని భక్తులు చెప్తుంటారు. ఈ గుట్టపై కొలువుదీరిన రామలింగేశ్వర స్వామిని వైద్యనాథుడిగా కూడా కొలుస్తుంటారు

## దారి కాసి జాతరకు వస్తున్న భక్తుడి నిలువు దోపిడి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వస్తున్న ఓ భక్తుడిని దొంగలు దారికాసి నిలువు దోపిడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన కొలిపాక లింగం అనే వ్యక్తి ఈ నెల 29న రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో కూటిగల్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు గొర్రె (యాట)ను తీసుకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో కూటిగల్ గ్రామ శివారులో దారి కాస్తున్న దొంగలు లింగం ను అడ్డుకొని అతని వద్ద ఉన్న యాటను లాక్కోవడమే కాకుండా బట్టలూడదీసి అతని వద్ద ఉన్న వెయ్యి రూపాయల నగదు, సెల్ ఫోన్ గుంజుకొని వదిలేశారు. ఈ ఘటనపై బాధితుడు లబోదిబోమంటూ జాతరలో ఉన్న తన కుటుంబ సభ్యుల వద్దకు చేరుకొని జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఈ విషయంపై బాధితుడు శనివారం మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై చేర్యాల సీఐ రమేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి.



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శనివారం సంస్కార్ విద్యాలయంలో నిర్వహించిన సంప్రదాయ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సంస్కార్ విద్యాలయంలో ప్రతి సంవత్సరం విద్యార్థులతో పాటు పెద్దలు సైతం సాంప్రదాయ దినోత్సవం పేరుతో సంప్రదాయ దుస్తులు ధరించడంతోపాటు. పతంగులు ఎగురవేయడం తదితర కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.. మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రాజా శేఖర్ రెడ్డి. రాజేందర్ గౌడ్. శ్రావణ్ కుమార్. రాజన్ గౌడ్. రామచంద్ర చారి. పాఠశాల కరస్పాండెంట్ సీతారామారావు దేశ్పాండే ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారం వండితే సహించేది లేదు



(మొదటి పేజీ తరువాయి..)

ఫోన్లో ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతిరోజు కొలత ప్రకారం ఆహార పదార్థాలను అందించాలన్నారు.ప్రభుత్వ రూపొందించిన కామన్ డైట్ మేరకు వంటలు వండాలని. విద్యార్థులందరికీ కడుపునిండా సరిపోయే స్థాయిలో ఆహార పదార్థాలు వండేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఓ ను కలెక్టర్ హైమావతి ఆదేశించారు.వంటల నిర్వహణను సంబంధిత ప్రిన్సిపల్,హెచ్ఎంలు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి.అటెండెన్స్,ఓపి రిజిస్టర్,మందుల స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు రాత్రి సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.



# మెరుగైన పరిపాలన కోసం పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే

## అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం అమీన్ పూర్ సర్కిల్ పరిధిలో పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ, ఆర్టీసీ సువర్ణ వ్యాలీ, హెచ్ఎంటి, వేదిర. శిల్ప కాలనీలతో నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్షను సందర్శించి.. ఆయన సంపూర్ణ మద్దతు పలికారు.దీని మూలంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యం కాదని తెలిపారు. కిష్టారెడ్డి పేట, పిజేఆర్ ఎన్క్లే పేరుతో నూతనంగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ మహాదేవ్ రెడ్డి కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాకితో అల్లుని బెదిరించిన మామ.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**




వట్టిపల్లి మండలం మరివెల్లి గ్రామ నివాసి పెద్ద గొల్ల విఠల్ తన చిన్న కూతురును అదే గ్రామనివాసి సాయి గారి కిషోర్ కు ఇచ్చి, వివాహం జరిపినాడు.కిషోర్ మద్యం తాగి ప్రతిరోజు భార్యను హింసిస్తున్నాడు.మామ విఠల్ ఏం చేయాలో తోచక ,తాను పనిచేసిన హనుమాఇపేట్ షుగర్ ఫ్యాక్టరీ, సంగుపేట్ మిత్రుడు రామ్ రెడ్డి గారి ఆశంరెడ్డితో సంగతి వివరించి నాడు .ఆశం రెడ్డి తన దగ్గర గల పాత తుపాకిని విఠలుకు ఇచ్చి, దానితో అల్లుడిని బెదిరించమని సలహా ఇచ్చినాడు. తుపాకికి ఎలాంటి అనుమతి లేదు. విఠల్ అల్లుని తుపాకీతో నిన్ను చంపేస్తానని బెదిరించినాడు .అల్లుడు కిషోర్ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఎస్సై లవ కుమార్ విచారణ చేపట్టినారు. విఠలును విచారించగా! జరిగిన సంగతి అంత చెప్పి ,తన వద్ద గల తుపాకి,ఎస్ఐ లవ కుమార్ కు అప్పగించినాడు. 31బి01బి 26 నాడు విఠల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపినారు. ఈ కేసు విచారణలో ఎస్ఐ లవ కుమార్ తో పాటు ,ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణానగర్ కాలనీ ముఖద్వారం ఏర్పాటుచేసిన

# దాసు యాదవ్ ను అభినందించిన ఎమ్మెల్యే

## డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పడిన అమీన్ పూర్ బీరంగూడ డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కృష్ణ నగర్ కాలనీ ముఖద్వారం నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందించిన దాసు యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతర కృషి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహిళలు అభివృద్ధి కోసం నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలోమహిళా సమైక్య భవనం కోసం శనివారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ రాజ్ ఏఈ విద్యాసాగర్ ఏపీఎం వంశీకృష్ణ పంచాయతీ కార్యదర్శి రమేష్ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వివో లీడర్ పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి మున్సిపాలిటీలో 226 నామినేషన్లు దాఖలు

## కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపాలిటీలో 20026 నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురికాలేదని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 చివరి తేదీ అని ఆయన వివరించారు.

# మాజీ కో-ఆప్షన్ సభ్యులు యూనుస్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

## మాజీ కోఆప్షన్ సభ్యులు యూనుస్ పితృవియోగం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంతాపం

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ కో-ఆప్షన్ మెంబర్ యూనుస్ తండ్రి ఇటీవల మరణించడంతో, వారి నివాసానికి వెళ్ళిన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మరియు మాజీ కౌన్సిలర్ కృష్ణ యూనస్ నివాసానికి వెళ్ళడం జరిగింది. కుటుంబానికి ఓదార్పు: పితృవియోగంతో బాధపడుతున్న యూనుస్ ని మరియు వారి కుటుంబ సభ్యులను నేతలు వ్యక్తిగతంగా కలిసి ఓదార్చారు.మాజీ కోఆప్షన్ సభ్యులు యూనుస్ కుటుంబానికి ఈ కష్ట సమయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు ఇతర నాయకులు భరోసా ఇచ్చారు.



# నేడు గ్రేటర్ బొల్లారం లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

**జిన్నారం మేజర్ న్యూస్:**

ొల్లారం డివిజన్ పరిధిలో నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ సీట్ విచారణ ఖండిస్తూ బ్లాక్ బ్యాచ్ ధరించి భారీ బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కొలన్ రోజా రాణి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి లు సంయుక్తంగా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ చైర్ పర్సన్ నివాసం నుంచి ఉదయం 8:30 గంటలకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నిరసన బైక్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు మానుకోవాలి

**తెలంగాణ ఉద్యమ నేత, కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం ఏమిటి**
**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**
**పైతర సాయికుమార్**

**మునిపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చేసేందుకు కేసీఆర్ గారికి సిట్ నోటీసులు ఇచ్చారని రాజకీయ దురుద్దేశంతో పంపారని, అలాంటివి ప్రభుత్వం మానుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఖమ్మంపల్లి - పోల్కంపల్లి గ్రామ శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చావు నోట్లో పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అలాగే తెలంగాణలో మొట్ట మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణ ప్రజలు రెండో సారి అవకాశం కేసీఆర్ ను సీఎం చేశారన్నారు. 2023 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసపూరిత మాటలతో, ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తెవడంపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కడుపు లో పెట్టుకొని చూసిన తెలంగాణ జాతీ పిత, మాజీ ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గారికి విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడంపై సాయికుమార్ మండి పడ్డారు. నోటీసులు పేరుతో బీఆర్ఎస్ ను భయపెట్టాలని చూస్తే ఊరుకోబోమని, తెలంగాణ ప్రజల బలంతో పోరాటం చేస్తామన్నారు.




# ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది.ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సు ల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు





తీసుకెళ్లనున్నారు.ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది.ఈ విజిట్ ద్వారాఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్చ, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది.చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శిం చను న్నారు.ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వ హిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది.రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది.జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు.



# మోడల్ స్కూల్‌లను స్కూల్ ఎడ్యుకేషన్లో విలీనం చేయండి

**టీఎస్ ఎం ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.కొండయ్య**
**బొల్లారం ఆదర్శ పాఠశాలలో సంగం క్యాలెండర్ ఆవిష్కరణ**

**జిన్నారం మేజర్ న్యూస్:**




బొల్లారం డివిజన్ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో టీఎస్ ఎం ఎస్ టి ఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బి కొండయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలోని 194 ఆదర్శ పాఠశాలలను స్కూల్ ఎడ్యుకేషన్లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. 010 పద్దు ద్వారా వేతనాలను చెల్లించాలన్నారు. చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య పద్ధతిలో నియామకాలు చేపట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న డి ఏ చెల్లించి ఆరోగ్య కార్డులను అందించాలని సూచించారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ,సంఘం నాయకులు విట్టల్ , సతీష్, శ్రీకాంత్, రాజేశ్వర్, లక్ష్మీకాంత్, రమేష్, నాగరాజు, స్వప్న, ఉషశ్రీ , పుష్ప, సుజాత, కృపన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

**7వ వార్డు అభ్యర్థి విజయ్ బుజ్జి**

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 7వ వార్డులోని మహిళల అభివృద్ధికి కృషి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి విజయ్ బుజ్జి అన్నారు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ మున్సిపాలిటీ లోనీ 7వ వార్డులో గల మహిళలు అందరు ఆర్థికంగా ఎదగడానికి ఆర్థిక అవసరాల కోసం ఇతరులు మరియు కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా ఉండడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాను అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాను అన్నారు ఇంతకు ముందు తనకు ఎటువంటి పదవి లేకున్నా లక్షలాది రూపాయలు వేచించి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బెంచీలు హై మస్ట్ లైట్స్ ను ఏర్పాటు చేశానని ఎంతోమందికి ఆర్థిక సహాయం కూడా చేశారు వార్డులో అందరితో కలుపుగోలుగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించే తనకు 7వ కౌన్సిలర్ గా గెలిపించాలి అన్నారు

# ఎన్నికల నియమావళిని పాటించాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిన్నారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి ఎన్నికల్లో పోటీచేసే వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో శని వారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ....ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన నియమాలు, ఖర్చుల వివరాలను ఎన్నికల అధికారులు అభ్యర్థులకు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం ప్రారంభించిన 33 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్ నాయక్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అని ప్రచారంలో దూసుకుపోతున్నాయి. సంగారెడ్డి లోని 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రవీందర్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఓట్ ఫర్ డెవలప్మెంట్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళు న్నారు. తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్పించే బాధ్యత తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు, సబ్సిడీపై టమాట బాక్సులు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం. ఉద్యానవన పంటలు పండించే రైతులకు, సబ్సిడీపై టమాట బాక్సులు అందిస్తున్నట్లు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్టికల్చర్ ఆఫీసర్ మౌనిక రెడ్డి తెలిపినారు. ఒక బాక్స్ ధర రూపాయలు 377/బి కాగా, ప్రభుత్వం రూపాయలు 168-50పై,,లకు అందిస్తుంది .ఒక రైతుకు 40 బాక్సుల వరకు అందిస్తారు. 40 బాక్సులు కావలసిన రైతులు ,రూపాయలు 6740/బి డిహెచ్ఎస్ఓ సంగారెడ్డి పేరున డి డీ చెల్లించాలి. పండ్లు, కూరగాయలు పండించే రైతులు, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి .(కావలసిన డాక్యుమెంట్లు). 1. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ,2, ఆధార్ కార్డు జిరాక్స్ .3. బ్యాంక్ అకౌంట్ జిరాక్స్. 4 .డి హెచ్ ఎస్ ఓ సంగారెడ్డి పేరు పైన తీసిన డిడి. 5. పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు, ఆసక్తిగల రైతులు, మీ గ్రామ ఏ ఈ ఓ లను సంప్రదించి, పై జిరాక్స్ కాపీలను అందించాలి .

# చైనా మాంజా నిషేధానికి సహకరించాలి

## బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి డివిజన్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్ పరిధిలో సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు సీఐ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టణంలోని పలు వార్డులలో చెట్లు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు , భవనాలపై వేలాడుతున్న చైనా మాంజా ను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా చైనా మాంజా నిషేధించాలని సూచిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదకర చైనా నిషేధించాలని పిల్లలకు వాటి ద్వారా సంభవించే నష్టాలను తెలియజేయాలన్నారు. పక్షులు, పశు వులు, మనుషుల ప్రాణాలకు చైనా మాంజా వాడకం అత్యంత ప్రమాదకరంగా మారిన సందర్భాలు ఉన్నాయన్నారు. పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు స్థానిక ప్రజలు సహకరించాలన్నారు. ఈ మేరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బొమ్మ రెడ్డి గూడెంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం




**పుల్కల్ మేజర్ న్యూస్;**
చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామం లో శనివారం నాడు చౌటకూర్ ఎంపీడీఓ శంకర్, ఎంపీవో సువర్ణ, ఏపీఓ రామ్ మోహన్, అసిస్టెంట్ రమేష్ సతీష్ లు కలసి గ్రామాన్ని సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులతో కలసి వివిధ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించినారు అనంతరం వైకుంఠధామం,డంపింగ్ యాడ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు,చౌటకూర్ ఎంపీడీవో శంకర్,ఎంపీఓ సువర్ణ లు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను విధులలో రోడ్లపైన వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను ట్రాక్టర్ లో సేకరించి డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు వేరుగా వేయాలని, ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఏపీఓ రామ్ మోహన్,టెక్నికల్ అసిస్టెంట్, రమేష్ సతీష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు వార్డ్ మెంబెర్ గోపాల్, నీలా రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టయ్య, లు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి గద్దర్

- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల
- తెల్లాపూర్ లో గద్దర్ గళం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధం నౌక గద్దర్ జయంతి వేడుకలు




**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**
ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతిని పురస్కరించుకుని రామచంద్రాపురం మండలం తెల్లాపూర్‌లోని గద్దర్ సర్కిల్ వద్ద శనివారం గద్దర్ గళం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ల ఆధ్వర్యంలో జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్దర్ కూతురు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల, తెలంగాణ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, డాక్టర్ జేబీ రాజు, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బాల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం, ప్రజా ఉద్యమాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా భారతదేశంలో ఉన్న పీడత వర్గాల్లో చైతన్య నింపిన మహా వ్యక్తి గద్దర్ అన్నారు. తన పాటతోనే అవినీతిపరుల్లో బందుకు సప్పుడు వలె దడ పుట్టించిన వ్యక్తి ఆయన అన్నారు. అన్యాయం ఎక్కడ ఉంటే గద్దర్ అక్కడ ప్రత్యక్షమయ్యేవారని తెలిపారు. కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని తెలిపారు. నేటి యువత గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అనంతరం గద్దర్ గళం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ ఫిట్‌నెస్ ఛాంపియన్‌షిప్ 2026లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేసి, క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్.రవీందర్, సుధాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, నాయకువాడి కృష్ణ, ఐల్యేష్ గారి సాయన్న, బి.సి రామచందర్, యాదయ్య, శ్యామ్ రావు, వాజీద్, మల్లేష్ గౌడ్, మల్లారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాయిపల్లి గ్రామంలో అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని చేర్ల రాయిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సింగీతం బ్రాంచ్ వారి సౌజన్యం తో,రాయిపల్లి గ్రామ సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ గారి ఆద్వర్యంలో రాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాసిత అవగాహనపై కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై మరియు పొదుపులపై మెజీషియన్ ఎం. తేజ కుమార్, డప్పు ప్లేయర్ ఎం. వేణు గ్రామస్తులకు, మహిళలకు, మరియు రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేయడం జరిగినది. ఈయొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ మాట్లాడుతూ, రైతులు సకాలంలో బ్యాంకులో అప్పులు రినీవల్ చేసుకొవాలని, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకోని బ్యాంకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని గ్రామస్తులకు, సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అద్యక్షులు కాశీ రత్నప్ప పటేల్,బ్యాకు మిత్ర రుక్మిణి, గ్రామ మహిళ సంఘం అద్యక్షురాలు శకుంతల రైతులు,మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏఈ గారికి కోరిన సర్పంచ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో విద్యుత్ సమస్యలు నెలకొన్న సమస్యల గాను శనివారం నాడు రాయికోడ్ గ్రామంలో నెలకొన్నటువంటి విద్యుత్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ రాయికోడ్ ఏఈ అంబటి మోహన్ గారికి లెటర్ ప్యాడ్ ద్వారా సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ విడతల వారిగా వీలైనంత త్వరగా ఒక్కొకటిగా సమస్య లను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని గ్రామ సర్పంచ్ బాలమోల రాధ తుకారాం తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో నాయకులు రాజు ఉన్నారు

# లబ్ధిదారులకు వృద్ధాప్య పెన్షన్లు అందజేత....



**మద్దూర్/మేజర్ న్యూస్.....**
మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో స్పౌజ్ కోటాలో మంజూరైన వృద్ధాప్య పెన్షన్లను గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ లబ్ధిదారులకు పెన్షన్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన తురుపాటి యాదగిరి, లచ్చవ్వ, చిలుక మల్లవ్వ లకు మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు శనివారం అందించినట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పూర్వ బాల్య సంరక్షణ పూర్వ ప్రాథమిక విద్య , అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. బాలింతలు తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్త వహించాలని ప్రభుత్వం అందించే బాలామృతం గుడ్లు, పాలు ఇతర పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు చింతల కావేరి, గీత, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ శ్రీమతి, ఆశ వర్కర్లు రజిత, రేణుక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్ననైపుణ్యాన్ని బయటకు తీసేందుకే క్రీడా పోటీలు

## -పుల్లూరు లో ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
చదువుతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసేందుకే క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పుల్లూరు గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ఎమ్మార్వో స్వామి, ఎంపీడీవో రామ్ రాజ్, ఎంఈవో కోత్త రాజిరెడ్డి లతో సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ పోటీలలో మూడు క్లస్టర్ నుండి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలకు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రజిత, ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్, హెచ్ఎం ఇందిరా, రమణారెడ్డి, రవీందర్, ఏర్వ అశోక్, పీడీ లు వెంకటస్వామి, సుశీల, శారద, నవీన్, లక్ష్మణ్, వేణు, రాజేష్, సాగర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం......

## కందూరి ఐలయ్య.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వారం అని సిద్దిపేట జిల్లా బీసీ అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు.కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన దూదేకుల పర్వీనాకు శనివారం17,500 రూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంకణాల మల్లేశం మారపాక శివ పత్రి రాము అక్బర్ పాల్గొన్నారు



# ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకుంటాం

## -జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాబ్జి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
నారాయణరావుపేట మండల కేంద్రంలోని పీహెచ్ సీ డాక్టర్ బాపురెడ్డి పై లైంగిక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో శనివారం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాబ్జి పిహెచ్ సీ ని సందర్శించి, అక్కడి సిబ్బందిని వివరాలు అడిగి ఆరా తీశారు. అనంతరం ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ ను విచారించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి విచారణ చేసి డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆరోపణలు నిజమైతే చర్యలు తీసుకుంటామని అన్నారు.



# నైపుణ్యం వెలికితీతకే పోటీలు

## -ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**




గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకే గాను ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోంది ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో పులి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్,అధికారులతో కలిసి జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. యువత, విద్యార్థులు ఈక్రీడల్లో ఉత్తమ నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా,రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని సూచించారు.కబడ్డీ పోటీల ప్రారంభం సందర్భంగా కబడ్డీ..కబడ్డీ అంటూ పులి కృష్ణ తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు.కబడ్డీ కోర్టులో కూతకు వెళ్లి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఎంపీడీవో కడవెర్గు ప్రవీణ్,ఎంఈవో మహతి లక్ష్మి,ఎస్సై బోయిని సౌజన్య,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,సర్పంచులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం

**మర్కుక్ మేజర్ న్యూస్ :**



మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై దామోదర్, ఆర్ఐ శ్రీధర్, సర్పంచ్ హాజరై గ్రామస్తులతో శనివారం సమావేశమయ్యారు. ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టాన్ని గౌరవిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల హక్కుల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. గ్రామంలో అంటరానితనం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదువు తో పాటు క్రీడలు అవసరం

**మేజర్ న్యూస్,నంగునూరు:-**
చదువు తో పాటు క్రీడలు అవసరమని ఎంపీడీఓ మహబూబ్ అలీ సూచించారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్ఐ టి.వివేక్,గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య లు అతిథులుగా హాజరయ్యారు.అనంతరం క్రీడల్లో రాణించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శివ కోటి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, రచ్చ సిద్ధు,సాదుల పవన్,అనరాజు గణేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు జి రాజమౌళి, భాగ్య లక్ష్మీ, జ్యోత్స్న, రాజ్ కుమార్, నరేష్ , రాజు, రమేష్,పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కెపిహెచ్‌బి-వసంత్ నగర్-గోకుల్ ప్రాంతాల్లో స్పా సెంటర్లపై తీవ్ర ఆరోపణలు

● మసాజ్ ముసుగులో అక్రమ కార్యకలాపాలా? - స్థానికుల ఆందోళన ● ధనార్జనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు
● కఠిన చర్యలు అవసరం ● యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎక్కడ?






హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాలైన కెపిహెచ్బీ కాలనీ, వసంత్ నగర్, గోకుల్ ప్రాంతాల్లో స్పా, మసాజ్ సెంటర్ల పేరుతో అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఆధునిక పోకడలకు అలవాటుపడుతున్న యువతను లక్ష్యంగా చేసుకుని, మసాజ్ పేరుతో అనైతిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆకర్షణీయ ప్రకటనలతో వారిని ఆకర్షిస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అవసరమైన అనుమతులు లేకుండానే కొన్ని స్పా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని, మసాజ్ ముసుగులో నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలు సాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వందల సంఖ్యలో స్పా సెంటర్లా ? ..** కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలో వందల సంఖ్యలో స్పా, మసాజ్ సెంటర్లు పనిచేస్తున్నాయన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కెపిహెచ్బీ కాలనీ, వసంత్ నగర్, గోకుల్ ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా గుట్టుచప్పుడు కాకుండా ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, సరైన నిఘా లేకపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. కెపిహెచ్బీ కాలనీలోని ప్రధాన రహదారుల వద్ద, అలాగే కొన్ని అపార్ట్‌మెంట్లలో కూడా స్పా సెంటర్లు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేసి ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, ఆ తరువాత నిర్వాహకులు మళ్లీ అదే తరహాలో కార్యకలాపాలు కొనసాగించడం పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకువస్తున్నారా ? ...** పెద్ద మొత్తంలో డబ్బు ఆశ చూపిస్తూ బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి, మసాజ్ పేరుతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. దీనివల్ల ఈ సెంటర్లకు ఆకర్షితులవుతున్న యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారని స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మీడియా వ్యక్తుల పాత్రపై ఆరోపణలు..** కేపీహెచ్‌బీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న కొన్ని స్పా సెంటర్ల వెనుక ఓ టీవీ జర్నలిస్టు సహకారం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసు ఉ న్న తా ది, కా ం ల తో పరిచయాలున్నాయని చెప్పుకుంటూ, కొన్ని సెంటర్లకు రక్షణ కల్పిస్తూ నెలవారీగా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ అవసరమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

**యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎక్కడ? ...** స్పా సెంటర్ల పేరుతో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పాత్ర మచ్చుకైనా కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ సెంటర్లపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు అవసరం ....** యువత భవిష్యత్తును దెబ్బతీసేలా సాగుతున్న అక్రమ స్పా, మసాజ్ సెంటర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అనుమతులు లేని సెంటర్లను మూసివేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ దందా మరింత విస్తరిస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# కొండాపూర్, మజీద్‌బండలో చైనా మాంజా తొలగించిన గచ్చిబౌలి పోలీస్ అధికారులు









రాయదుర్గం,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల భద్రత దృష్ట్యా కొండాపూర్,మజీద్‌బండ ప్రాంతాల్లో ప్రమాదకరమైన చైనా మాంజా (చైనీస్ కైట్ స్ట్రింగ్) తొలగింపు కార్యక్రమాన్ని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కాలనీలు, ప్రధాన రహదారులు, చెట్లు, విద్యుత్ స్తంభాలు తదితర ప్రాంతాల్లో చిక్కుకున్న చైనా మాంజా ను పూర్తిగా తొలగించారు. చైనా మాంజా వలన పాదచారులు, వాహనదారులు, పిల్లలు, పక్షులు,జంతువులకు ప్రాణాపాయం కలగడంతో పాటు ఆస్తి నష్టం జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.చైనా మాంజా వినియోగం, అమ్మకం మరియు నిల్వ చేయడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి ప్రమాదకరమైన దారాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని గచ్చిబౌలి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# “మెలోడీస్ ఆఫ్ లైఫ్” ఓ మంచి పుస్తకం

## పుస్తక సమీక్ష: పోణంగి బాల భాస్కర్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ మధ్యనే “మెలొడీస్ ఆఫ్ లైఫ్” ఇంగ్లీష్ అనువాద పుస్తకం చదివాను. చదివాక దీని గురించి రెండు మాటలు మీ అందరితో పెంచుకోవాలని అనిపించింది. ముందుగా అసలు ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ ఎందుకు చదవాలో చెబుతాను. జీవితం మనం అనుకున్నట్లు జరగదు. దేవుడు తయారు చేసిన స్క్రిప్ట్ ప్రకారం నడుస్తుంది. లెక్చరర్ లేదా సైంటిస్ట్ కావలసిన కుర్రాడు ఒక నాటు పడవ వల్ల జర్నలిస్ట్ అయ్యాడు. పుట్టుక నుంచీ ఎన్నో కష్టాలు మరెన్నో నష్టాలు వచ్చినా స్థిర చిత్తంతో ముందుకు సాగుతూ అడుగు పెట్టిన ప్రతి రంగంలో అవార్డులు, రివార్డులు అందుకున్నాడు. సరదాగా సాగిన రచనలో పలు చోట్ల వ్యక్తిత్వ సూత్రాలున్నాయి. సామాన్యునిగా ఉంటూ అసమాన్య ప్రజ్ఞ చూపిన కుర్రాడు తాను వ్రాసిన ప్రతి అక్షరం లో బెజవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకున్నాడు. “ఇద్దరమ్మలు” అంటూ వ్రాసిన భాగం తప్పక చదివి తీరాలి. మన పల్లెలు 1950 నుంచి 1990 వరకు ఎలా ఉన్నాయో చెబుతూ, ఆ నాటి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలను స్పృశించిన తీరు నన్ను ఆకర్షించింది. 40 ఏళ్ల జర్నలిస్ట్ అనుభవం, సమాజాన్ని తనదైన కోణంలో చూసిన తీరు, రచనలో తనకంటూ ఏర్పరుచుకున్న శైలి , సహజత్వం, నిజాయితీ, అమాయకపు పోకడ ... వెరసి ఈ పుస్తకం చదువుతుంటే కొన్ని చోట్ల మనకు మనమే కనబడతాము. నేటి తరం పిల్లలకు ఐదారు దశాబ్దాల క్రిందటి జీవన స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చూపించారు రచయిత. ఈ కాలం తెలుగు వారి పిల్లలు చాలా మంది తెలుగు మాట్లాడుతున్నా చదవలేరు. అలాంటి వారి కోసమే ఎంతో శ్రమకోర్చి జీవనరాగాలు -1 పుస్తకాన్ని ఇంగ్లీష్ అనువాదంగా మెలోడీస్ ఆఫ్ లైఫ్ -1 పేరుతో తీసుకొచ్చారు. రచయిత. తెలుగు వారే కాదు, అన్ని ప్రాంతాల వారు చదవతగిన పుస్తకంగా అనువాద ప్రక్రియ సమయంలో శ్రద్ధ తీసుకున్నారు. ఈ పుస్తకం కొని చదవండి. సందర్భం ఏదైనా సరే ఈ పుస్తకాన్ని బహుమతి



రూపంలో కానీ లేదా జ్ఞాపకంగా కాని పంచిపెట్ట వచ్చు . మంచి రచనలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వండి. చేతిలో పుస్తకం తీసుకుని చదవడం ఎలాంటిదంటే ఎక్కడో దూరాన ఉన్న మన పిల్లలు ఆన్ లైన్ లో చూడటం కంటే నేరుగా మన ఇంటికి రావడం లాంటిది. పుస్తకం కావలసిన వారు నేరుగా రచయితకు కాల్ చేయవచ్చు .రచయిత తుర్లపాటి నాగభూషణ రావు కాంటాక్ట్ నెంబర్ 9885292208 (వాట్సప్ మరియు గూగుల్ పే నెంబర్) అసలు ధర : రూ. 405, స్పెషల్ ఆఫర్ :రూ. 250, పోస్టల్ ఛార్జెస్ : లేవు. (ఫిబ్రవరి నెల వరకు మాత్రమే) పాఠకులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మేయర్‌కు వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఖాజాగూడ ప్రాంతంలోని చెత్త డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. డంపింగ్ యార్డును తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలంగా దుర్వాసన, కాలుష్యం, వివిధ ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఖాజాగూడ లో చెత్త డంపింగ్ యార్డును తొలగించి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మేయర్ ని కోరారు.దీనిపై స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమస్యలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుంటామని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 12 వ వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న పులి మామిడి మమత



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త అయిన పులిమామిడి రాజును 12వ వార్డు తరపున మాపై నమ్మకం ఉంచి మీరందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించారని గుర్తుచేశారు. 12 వ వార్డులో ప్రతి వాడలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తీర్చామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా మాకు తోచిన సహాయాన్ని అందించామని, ఇంకా రానున్న రోజుల్లో కూడా మా యొక్క సేవలను 12 వ వార్డు ప్రజలకు అందిస్తామని, అదేవిధంగా ఇప్పుడు కూడా మన వార్డును ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి మీరందరూ ఏకమై మాపై నమ్మకం ఉంచి ఈసారి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. నేను చెప్పడం కాకుండా మీరే గమనించి, మన వార్డు అభివృద్ధిని చూసి, ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు మాధవి, శశికళ, రాణి, పుష్పమ్మ, కృష్ణవేణి, అనిత, అనిల్, గుణాకర్, వేణు, చిన్న, జిజ్జు, రాము, సోమ శంకర్, ఫయాజ్, జబ్బార్, ఫహీం, ఇలియాస్, మల్లేశం, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, సురేష్, చోటు, షకీల్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు,12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల గుండె గోడు కాంగ్రెస్‌తోనే పరిష్కారం

- ఇది హామీ కాదు నా జీవన బాధ్యత
- ఒక్క రూపాయి పరిహారం కూడా వదులుకోను
- న్యాయం జరిగే వరకు నిద్రపోను
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వాసితులకు వెలుగు
- 8 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోతు రమేష్



**గజ్వేల్ మేజర్ న్యూస్**

ప్రాజెక్టుల పేరుతో భూములు కోల్పోయి ఏళ్ల తరబడి న్యాయం కోసం ఎదురు చూస్తున్న భూ నిర్వాసితుల ఆవేదనను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోతు రమేష్ గర్జనాత్మకంగా ప్రశ్నించారు. 8వ వార్డులో జరిగిన భూ నిర్వాసితుల సమావేశంలో ఆయన మాట్లాడుతూడ ఇది రాజకీయ లబ్ధి కోసం చేసే పోరాటం కాదని, ఇది పేదల బతుకుల కోసం సాగే ఉద్యమమని స్పష్టం చేశారు. భూములు పోయాయి, జీవనాధారం కూలిపోయింది. కానీ న్యాయం మాత్రం ఇంకా దక్కలేదు. ఇది ఒక రాజకీయ అంశం కాదు, ఇది మనుషుల జీవితాల ప్రశ్న అంటూ భావోద్వేగంతో మాట్లాడారు. 8వ వార్డులో ఒక్క భూ నిర్వాసితుడికి రావాల్సిన పరిహారం కూడా మిగిలిపోతే, అది నా వ్యక్తిగత ఓటమిగానే భావిస్తాను. న్యాయం జరిగే వరకు నేను వెనక్కి తగ్గను. అవసరమైతే రోడ్డెక్కుతాను, పోరాడతాను అని స్పష్టం చేశారు. పదేళ్లుగా భూ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోని గత పాలకులపై రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూములు తీసుకున్నారు, హామీలు ఇచ్చారు, కానీ నిర్వాసితుల కన్నీళ్లను మాత్రం మరిచి పోయారు. ఈ అన్యాయం నా కళ్ల ముందే జరిగింది. అందుకే నేను మౌనంగా ఉండలేను అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు తూంకుంట ఆంక్ష రెడ్డి చొరవతో భూ నిర్వాసితులకు రావాల్సిన అన్ని రకాల పరిహార ప్యాకేజీలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని గుగులోతు రమేష్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీగా భూ నిర్వాసితుల పోరాటానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రజల కన్నీళ్లు చూసి స్పందించే నాయకుడు రేవంత్ రెడ్డి. ఆయన ఉన్నప్పుడు భూ నిర్వాసితులకు రావాల్సిన ఒక్క రూపాయి కూడా ఆగదు. గజ్వేల్ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇస్తానని చెప్పే సీఎం మనకు ఉన్నారు. అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, తక్కువ ధర గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. 8వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా తన ప్రాణం పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే రోజు అదే నా నిజమైన విజయం అని గుగులోతు రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల వివక్షతకు తావు లేకుండా సమన్వయంతో మెలుగుదాం

**-మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి**

**-చింతమడకలో పౌర హక్కుల దినోత్సవం**




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

కుల వివక్షతకు తావు లేకుండా సమన్వయంతో మెలుగుదామని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని చింతమడక గ్రామంలో గ్రామ సర్పంచ్ లత శంకర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని దళిత గిరిజనుల సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా అందరూ సోదర భావంతో ఉంటూ సామాజిక ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రాజ్ కుమార్, ప్రణయిక,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలలో రాణించిన కడవేరుగు క్రీడాకారులు .

**చేర్యాల మేజర్ న్యూస్...**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాలలో కడవెరుగు క్రీడాకారులు చక్కని ప్రతిభ కనబరిచారు.రెండు రోజులుగా జరిగిన క్రీడా పోటీలలో కడవెరుగు క్రీడాకారులు వాలీబాల్ అండర్ 18 మొదటి స్థానం, కోకో అండర్ 18 మొదటి స్థానం, కబడ్డీ ఓపెన్ క్యాటగిరిలో రెండవ స్థానం గెలుచుకున్నారు. అలాగే అత్లేటిక్స్ క్రీడలలో 400, 200, మీటర్ల పరుగు పందెంలో బాలికలు మొదటి స్థానాన్ని గెలుచుకున్నారు. ఆటలలో చక్కని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్, ఉప సర్పంచ్ జంగ సురేందర్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. బహుమతుల ప్రధానంలో ఎంఈఓ నరేందర్, కడవెరుగు జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ రాజమణి ,వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ వీరబాబు, సీనియర్ క్రీడా కారులు, తాడేం రమేష్, గడీల సంపత్,కొమ్ముల బిక్షపతి, గర్నేపల్లి లింగం, ఆరుట్ల కిషన్,విద్యార్థులు పాల్గొన్నారు



# విధి నిర్వహణలో మెరుగైన సేవలతోనే గుర్తింపు....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

విధి నిర్వహణలో మెరువైన సేవలందించే అధికారులను ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తహసిల్దార్ లు సుజాత, మల్లికార్జున్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో నాలుగు సంవత్సరాల నుండి జాంగిర్ రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు తాహసిల్దార్ లు రెవెన్యూ సిబ్బంది మండలంలోని నూతన సర్పంచులు ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో అమూల్యమైన సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అత్యంత బాధ్యతగా అంకితభావంతో చేశారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ జిల్లా బీసీ అధ్యక్షుడు కందూరి ఐలయ్య వివిధ గ్రామాల సర్పంచులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.